విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

రాష్ట్రస్థాయి పోటీలకు ఈదర విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ నెల 11, 12, వ తేదీలలో సంతనూతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ ఉమ్మడి ప్రకాశం జిల్లా కోకో మరియు కబడ్డీ పోటీలకు ఈదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఏవి సుబ్బారావు శుక్రవారం తెలిపారు. యు 17బాలికల కబడ్డీ పోటీలకు పదవ తరగతి విద్యార్థులు కమతం నాగలక్ష్మి, సూరా గురు నాగలక్ష్మి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. అదేవిధంగా యు 14 బాలుర విభాగంలో కోకో పోటీలకు ఎనిమిదో తరగతి విద్యార్థి కాలువ రత్నం రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయుడు కే ప్రసాద్ బాబు తోపాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ఉచితంగా మినుము విత్తనాల పంపిణీ సిద్ధం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో రవి సీజన్లో మినిమం సాగు చేసే రైతులకు ఉచితంగా మినుము విత్తనాలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 50 కింటాలు మంజూరయ్యాయని ఒక్కొక్క రైతుకు నాలుగు కేజీలు సంచిని ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. గరిమెని పెంట గొట్లగట్టు చినమనగుండం కాట్రగుంట గార్లదిన్నె నాగంపల్లి గ్రామాలు రైతులకు అందజేశామని విత్తనాలతో పాటు విత్తన శుద్ధి చేసే పొడిని 50% రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు ఖరీఫ్ లో పంట నమోదు చేసుకున్న రైతులు విధిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఆమె కోరారు.

మల్లపాలెం సర్పంచ్ సుబ్బయ్య మృతి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని మల్లపాలెం సర్పంచ్ మంగినపల్లి సుబ్బయ్య (65) శుక్రవారం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యం తో వున్నారు. సుబ్బయ్య మృతిపట్ల టీడీపీ, వైసీపీ నాయకులు, అధికారులు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఐక్యత విజయ పదం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మాజీ కలెక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐక్యత విజయ పదం యాత్ర ముండ్లమూరు మండలంలోకి రానున్నందున బడుగు బలహీన వర్గాల వారు యాత్ర జయప్రదం చేయాలని జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పాలెపోగు డగ్లస్, గోపనబోయిన పిలుపు రాజు, పులి వికాస్, బంటుపల్లి ప్రకాష్, పులుగు చిన్న మోషే, డిపిఆర్పి ఏరియా కోఆర్డినేటర్ గోపన బోయిన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నా మట్టి నా దేశం లో భాగస్వాములు కండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : నా మట్టి నా దేశంలో మండల ప్రజలు భాగస్వామ్యంలో కావాలని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన వెలిగండ్లలో నా మట్టి నా దేశం ఐక్యత ర్యాలీ కస్తూర్బా గాంధీ పాఠశాల నుండి వెలిగండ్ల సెంటర్ వరకు ఎంపీపీ రామణ మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకు మార్, మాజీ జడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు ఎలుక రమణ య్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీరామ్ సుశీల, వెలుగు ఏపీఎం, సీసీలు ఉపాధి హామీ సిబ్బంది డిపిలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వినియోగించుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరూ వినియోగించుకోవా లని ప్రకాశం జిల్లా జెడ్పీటీసీ సంఘం అధ్య క్షులు వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాళ్ల పల్లి పంచాయతీలో సర్పంచ్ గోన సుదర్శన్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష ఎంపీపీ రామణ మహాలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమ ంలో మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గిద్దా తిరుపతమ్మ, బ్రహ్మయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్ బిసి సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, పలువురు నాయకులు కార్య కర్తలు, అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

సెయింట్ మార్క్సులో ముందస్తు దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సెయింట్ మార్క్సు ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు దసరా ఉత్సవాలును శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. విద్యార్థుల చేత నవదుర్గ అవతారాలను వేషధారణల ద్వారా వివరించడం జరిగింది. దసరా విశిష్టత గురించి చెడుపై మంచి సాధించిన విజయం గురించి వివరించారు. కనుక అందరం మంచి ప్రవర్తనతో సమాజ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు.

ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి బెల్ట్ షాపులకు అక్రమ రవాణా

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి బెల్ట్ షాపులకు అక్రమంగా రవాణా చేస్తున్న 144 (180 బాటిల్స్) మరియు బీరు బాటిల్స్‌ను ఎస్ఈబి అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణ సిబ్బందిని కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ మద్యం దుకాణాల సూపర్‌వైజర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో సెబ్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. సూపర్‌వైజర్లు తమ ఇష్టానుసారంగా తమకు అనుకూలమైన బెల్ట్ షాపులకు ఏదో ఒక రూపంలో కమిషన్ తీసుకుని పంపిణీ చేస్తున్నారు. మేము ప్రభుత్వ ఉద్యోగస్తులం మమ్మల్ని అడిగేది ఎవరు వచ్చిన సెబ్ అధికారులు కూడా ప్రభుత్వ ఉద్యోగస్తులే అని సూపర్‌వైజర్లు మరియు దుకాణంలో విధులు నిర్వహించే సిబ్బంది అనే మాటలకు నియోజకవర్గంలో మందుబాబులు అయోమయంలో ఉన్నారు. అయితే ఆ సీసీ కెమెరాలను కూడా తమదైన శైలిలో పని చేయ కుండా నిలిపివేస్తూ మద్యం దుకాణ యాజమాన్యం లంచాలకు పాల్పడుతూ బెల్టు షాపులకు మద్యం సప్లై చేస్తున్నారు. మద్యం దుకాణాలను ఎస్ఈబి అధికారులు పకడ్బందీగా తనిఖీలు చేస్తే సూపర్‌వైజర్ సిబ్బంది వ్యవహారాలు అన్ని బయటికి వస్తాయని మందుబాబులు ఆరోపిస్తున్నారు.

విద్యుత్ భారాలను ప్రతిఘటించండి

ప్రజా బ్యాలెట్‌ను నిర్వహించిన సీపీఐ పార్టీ

ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రజా బ్యాలెట్‌లో అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు విద్యుత్ సంస్కరణలను స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ప్రతిఘటించాలని సీపీఐ పార్టీ పిలుపు ఇచ్చింది. దీంతో శుక్రవారం మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి, దేవేంద్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ సంస్కరణలు వ్యతిరేకిస్తూ ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు ప్రజలకు షాక్ కొడుతున్నాయని, పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారన్నారు. ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీలు అనేక రకమైన అడ్డగోలుగా చార్జీలు పెంచుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి 2022 విద్యుత్ విద్యుత్ సంస్కరణను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా అమలుపరుస్తూ, ప్రజలు నడ్డి విరుస్తుందని అన్నారు. గత పదేళ్ల నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టిన మళ్లీ కట్టాలని ఆరువేల కోట్ల రూపాయలు భారం వేశారు. మాట తప్పిన జగన్ ప్రభుత్వం సామాన్యులను దోచి కార్పొరేటర్ జేబులు నింపుతున్నారన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించి ఉచిత విద్యుత్తుకు ఎసరు పెట్టబోతున్నారన్నారు. చిరు వ్యాపారులకు రేట్లు విపరీతంగా పెంచుతూ వ్యాపార సంస్థలు పరిశ్రమలపై పెనుభారం మోపుతున్నారన్నారు. అంతేకాకుండా మళ్లీ యిప్పుడు ప్రతి ఇంటికి షాపుకు స్మార్ట్ మీటర్లు పెట్టబోతున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో విద్యుత్ వారాలు మోయలేమని ప్రజల గగ్గోలు పెడుతున్న కర్ర కాల్చి వాత పెట్టిన సందర్భంగా ఉందన్నారు. ప్రజా బ్యాలెట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి విశ్వరూప ఆచారి, తిరుమలయ్య, గుమ్మ రాజయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మధ్య శృతి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : నారా రామా రావు, హరిత దంపతుల కుమార్తె శృతి జన్మదిన వేడుకలను ఒంగోలు నగర పరిధిలోని తుఫాన్ నగర్ ఎస్టీ కాలనీలోని పాఠశాలలో విద్యార్థులు మధ్య అట్టహాసంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి శృతిని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యా యులు రామారావు, సిబ్బంది పాల్గొన్నారు. ఎంఎంఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వక్తలు అభినందించారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-దర్శి : ఆటో కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారని వారిని ఆదుకోవాలని దర్శి నియోజకవర్గం సీపీఐ పార్టీ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు అన్నారు. శుక్రవారం దర్శి నగర పంచాయతీ గుజ్జుల సరలాదేవి భవన్‌లో దర్శి మండల లంకోజన పల్లి రోడ్డు ఆటో యూనియన్ మొదటి మహాసభ షేక్ బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ లంకోజనపల్లి రోడ్డులో ఆటోలు నడుపుతున్న సభ్యులు శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధంగా చేరడం సంతోషంగా ఉంద న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో సభ్యుల సమస్యలపై దృష్టి కేంద్రీకరిం చాలని తెలిపారు. లంకోజనపల్లి రోడ్డులో ఉన్న 30 ఆటోలు ఏఐటీయూసీ అనుబంధంగా చేరడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతర కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. తొలుత ఆటో కార్మికులు తమ ఆటోలతో ప్రదర్శనగా బయలుదేరి రోడ్డులోని ఎన్‌ఏపి వరకు పొదిలి రోడ్డులోని డీఎస్పీ ఆఫీసు వరకు అద్దంకి రోడ్డులోని సీఐ ఆఫీస్ వరకు ఆటోలతో ప్రదర్శన బయలుదేరి లంకోజపల్లి రోడ్డు వరకు ముగిసింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ దర్శి నియోజకవర్గం కార్యదర్శి కోటం శెట్టి హనుమంతరావు, దర్శి నియోజకవర్గం ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావులు నాయకత్వం వహించారు. అనంతరం నూతన కమిటీని మహాసభ ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా షేక్ మస్తాన్ ఉపాధ్యక్షులుగా గుంటూరు పెద్దన్న, కార్యదర్శిగా షేక్ బాషా, సహాయ కార్యదర్శిగా బండి లాజర్, కోశాధికారులుగా దంతులూరి చిన్న, కప్పల ఆదినారాయణ, మరో ఏడు మంది కమిటీ నెంబర్లుగా మహాసభ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై జగన్ జీవీ వెంకటేష్, కెవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి సీఎం జగన్

విశాలాంధ్ర-పెద్దారవీడు : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదల ఆరోగ్యానికి సీఎం జగన్మోహన్‌రెడ్డి భరోసా కల్పిస్తున్నారని సర్పంచి నాగమల్లేశ్వరి ఆవులయ్య యాదవ్ అన్నారు. మండలంలోని తంగిరాలపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును సర్పంచి మల్లీశ్వరి మండల బీసీసెల్ అధ్యక్షులు తోకల ఆవుల యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి భరోసా కల్పిస్తున్నారని, పేద వారందరికీ కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని డాక్టర్లను, వైద్య సిబ్బందిని, అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు,గ్రామ ప్రజలు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ జూడో జిల్లా క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఎస్ జి ఎఫ్ ఐ జూడో జిల్లా స్థాయి యు-14 , యు-17 బాల బాలికల క్రీడాకారుల ఎంపిక శింగరాయ కొండ మండలం పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వీ.ఎస్ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కె.వనజ ఆధ్వర్యంలో జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షులు షేక్ ఖాజా మస్తాన్, సెక్రటరీ ఏ.రవి పర్యవేక్షణలో ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల బాలికలు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాకల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి. హజరత్తయ్య తెలిపారు. జిల్లా స్థాయి జూడో ఎంపిక కార్యక్రమమును పాకలలో నిర్వహించడానికి అవకాశం ఇచ్చిన ఎస్జీఎఫ్ఐ సెక్రటరీ కె.వనజ కి వ్యాయామ ఉపాధ్యాయుల పిల్లి హజరత్తయ్య కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష, ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎంపీడీవో నాసర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చిన్నగుడిపాడు సచివాలయం సమీపంలో శుక్రవారం సురక్ష క్యాంపు శనిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాసర్‌రెడ్డి, చిన్న గుడిపాడు సర్పంచ్ పవన్ కుమార్ ఎంపీటీసీ దొడ్డ రాజకృష్ణ, మరియు అధికారులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గడప వద్దకే వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులు పిల్లలు యువతీ యువకులు ఇలా ప్రతి ఒక్కరికి ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో జరిగే సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పల్లెలు కాలనీల్లోని ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్ట్ వైద్యులు వచ్చి వైద్యం చేయటం రాష్ట్రంలో మునిపెన్నడూ చూడలేదన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా 3255 వ్యాధులకు ఉచిత వైద్యం అందుతుందని అన్నారు.అందరికీ ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు పరుస్తూ ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చిరస్థానాన్ని సంపాదించారని అన్నారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామాలలో వైద్యాధికారులు ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన వైద్యం అందించడమే కాక, అవసరం అయితే ఆరోగ్యశ్రీ ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించడానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావించి ప్రభుత్వం పని చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శ సునీత, చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్, డాక్టర్ సాయి ప్రశాంతి, కొర్రపోలు వైద్యాధికారి శంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, అంగన్వాడి సూపర్వైజర్ భార్గవి, ఆరోగ్య మిత్రులు రాంబాబు, వైసిపి నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు .పాల్గొన్నారు.

రాష్ట్రపతి భవన్‌లో ప్రదర్శనకు ఎంపిక

ఢిల్లీ చేరిన పుల్లల చెరువు హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : న్యూఢిల్లీలో ఈ నెల 9,10,11 తేదీలలో జరిగిన పదో ఇన్స్పైర్ మనక్ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శ నలో పుల్లలచెరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.నిఖిల్ చంద్ రూపొందించిన ఫ్యాబ్రికేషన్ ఆఫ్ ఫోరవ్ హ్యాక్స్ మిషన్ ప్రాజెక్ట్ రాష్ట్రపతి భవన్ లో ఎంపికైంది. విజ్ఞాన్ భవన్ లో బుధవారం కేంద్ర శాస్త్ర సాంకేతిక విద్యా శాఖామంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చేతులమీదుగా విద్యార్థి నిఖిల్ చంద్ ప్రసంసాపత్రం పురస్కారం అందు కున్నాడు. శుక్ర వారం ఉన్నత పాఠశాల కువచ్చిన గైడ్ టీచర్ ఎస్.కె మస్తాన్‌వలి, విద్యార్థి నిఖిల్ చంద్‌కు హెచ్ఎం, పాఠశాల సిబ్బంది ఘన స్వాగతంపలికి పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉమామహే శ్వరరావు మాట్లాడుతూ గైడ్ టీచర్ మస్తాన్‌వలి, విద్యార్థి నిఖిల్ చంద్ ప్రతిభను ప్రశంసించారు. గైడ్ టీచర్ మస్తాన్ వలి మాట్లాడుతూ ముమ్మందు కొత్త ప్రాజెక్టులను తయారుచేస్తానని, దీనిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు జానీ బాషాలు పాల్గొన్నారు.

పంట నమోదు పై గ్రామ సభలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ నెల 15వ తేదీ నుండి 25 తేదీ వరకు ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల వద్ద పంట నమోదు పై గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారుక్ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ మండల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమం ఎంపీడీవో ఎస్‌విఎల్ హనుమంతరావు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 2023 ఖరీఫ్‌లో పంట నమోదు ప్రక్రియ పూర్తి అయినదని తెలిపారు. సామాజిక తనిఖీ కొరకు 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు గ్రీవెన్స్ రెడ్రి సెల్ జరుగుతుందన్నారు. ఈ నెల 25వ తేదీ లోపు భరోసా కేంద్రాల వద్ద జాబితా ప్రదర్శన ఉంటుందన్నారు. ఇప్పటివరకు 11,405 ఎకరాలు499 రైతుల పంట నమోదు అయ్యారు. పంటల మద్దతు ధర సజ్జలు కింటాకు 2500, మొక్కజొన్న క్వింటాకు2090, వరి గ్రేడ్ ఏ రకం2203, సాధారణ రకం2183 కంది7000 రూపాయలుగా నిర్ణయించారు. అదేవిధంగా పశు వైద్యాధి కారిని ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ అనే స్కీము నందు మేకలు, గొర్రెలు ,కోళ్లు, పందులు, బ్రీడ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద ఆవులు ,గేదెలు, పెంపకం దారులకు రాయితీ మీద ప్రభుత్వం ఇచ్చే వాటి గురించి తెలిపారు. గడ్డి కత్తిరించే మిషన్లు రాయితీపై ఉన్నాయని తెలిపారు. నేషనల్ టీకాల గురించి వివరించారు. అమూల్ పాల కేంద్రాలకు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విఏఏ బాల వెంకటయ్య రైతులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఉపాధ్యాయుడికి గాయాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని శంకరాపురం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రెండు ద్విచక్ర వాహనాల ప్రమాదంలో ఉపాధ్యాయుడికి, ఇద్దరు వ్యవసాయ రైతులకు గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే కెల్లంపల్లి పంచాయతీ పరిధిలోని పలుకురాళ్ల తండా లో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న టి సురేష్ బాబు అద్దంకి నుండి ద్విచక్ర వాహనంపై ముళ్ళమూరు వైపు వెళుతుండగా, శంకరాపురం గ్రామానికి చెందిన ఇరువురు రైతులు ద్విచక్ర వాహనంపై అదే మార్గంలో వెళుతూ సచివాలయం వద్ద ముందు వెళ్తున్న వాహనానికి క్రాస్ చేసి వెళ్లే సమయంలో ఉపాధ్యాయుడు వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఉపాధ్యాయుడితో పాటు ఇరువురికి గాయాలు అయ్యాయి. వీరిని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన కారు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన సంఘటన ఒంగోలు చీరాల జాతీయ రహదారిపై నాగులుప్పలపాడు సమీపంలో జరిగింది. స్థానికుల సమాచారం మేరకు శుక్రవారం మధ్యాహ్నం చీరాలకు చెందిన ఉపాధ్యాయుడు తన కారులో ఒంగోలు నుండి చీరాలకు వెళుతున్న క్రమంలో నాగులుప్పలపాడు సమీపంలోని కోకిల కోల్డ్ స్టోరేజ్ వద్దకు రాగా కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. కారు పూర్తిగా నీటిలో మునిగిపోయింది. కారులో ఉన్న వ్యక్తి సురక్షితంగా బయటపడ్డాడు.

బాబుకు తోడుగా మేము

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం శామంతపూడి గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకి నిరసనగా వివరిస్తూ కర పత్రాల పంపిణీ మరియు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు. మండల పార్టీ అధ్య క్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పార్లమెంట్ ఉపాధ్య క్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పం చులు గొర్రె సుబ్బారెడ్డి, కామిరెడ్డి వెలుగొండా రెడ్డి, రంగా, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రూపినేని రామారావు, శామంతపూడి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

భూమి సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలి

మండలంలో పలు భూములు పరిశీలించిన ఒంగోలు ఆర్డీవోవిశ్వేశ్వర రావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు తమకు సంబంధించిన భూమి సమస్యలు ఏమైనా ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం ఆయన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని అన్నారు. రెవెన్యూ అధికారులు సమస్యలు పరిష్కరించక పోతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వివరాలు పులిపాడులో సర్వే నెంబర్ 183లో 3 ఎకరాల 50 సెంట్లు భూమికి పట్టాలు ఇవ్వాలని ఆర్డీవోకు అర్జీ చేసుకోగా ఒకరికి ఎకరా మరొకరికి ఎకరా ఇంకొకరి 50 సెంట్లు భూమి ఇవ్వడానికి పొలాన్ని పరిశీలించారు. మరొక ఎకరం బండ్ల బాటని తెలియ జేశారు. ఉలగల్లులో 270- 3లో పై ఎకరా లో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఉమామహేశ్వరపురంలో403-1 సర్వే నెంబరు404- 3లో 14 ఎకరాల 38 సెంట్లు చాపల చెరువును పరిశీలించారు. ఆ చేపల చెరువు యజమానికి సెవెన్ నోటీస్ ఇవ్వాలని తెలియజేశారు. నూజిలపల్లి గ్రామాలలో సర్వే నెంబర్ 297/4 297/5 297/6 గంగినేని కృష్ణ పొలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్ నయీమ్ మహమ్మద్, డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి. సర్వేయర్ కోటిరెడ్డి. వీఆర్వోలు కోటయ్య, రమణ, దయానందం, పున్నారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువు... అవనికే వెలుగు

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జరీనా

విశాలాంధ్ర-పీసిపల్లి : పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని నేటి బాలికలే రేపటి సమాజంలో తల్లులు ఆడపిల్లలను కాపాడుకుందాం... గౌరవిద్దామని ఐసీడిఎస్ సూపర్వైజర్ జరీనా అన్నారు. ఆడపిల్లల చదువు అవనికే వెలుగని నేడు ఉన్నత విద్యను అభ్యసించి ఎందరో మహిళలు అత్యున్నత స్థాయిలో ఉన్నారని ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడం కోసం బాలికల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు ఆడపిల్ల పుట్టిందని కుటుంబానికి భారం కాకుండా కుటుంబాన్ని నడిపించే శక్తిగా తల్లిదండ్రులు భావించాలన్నారు. ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని 13 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వయసు మధ్య ఉన్న కౌమారదశ బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం కల్పించాలన్నారు ఆడపిల్లలపై సమాజంలో వివక్ష వీడాలన్నారు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పిల్లలకు వివాహాలు చేయాలన్నారు. సమాజం అభివృద్ధి చెందుతున్నప్పటికీ లింగ వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. గర్భం దశలోనే అబార్షన్ చేయించడం నేరమని ఆడపిల్లలను అన్నింట సమానంగా చూద్దామని జరీనా అన్నారు. మండలంలోని అన్ని అంగనవాడి కేంద్రాలలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్లలను బతకనిద్దాం చదవనిద్దాం ఉన్నత స్థాయికి ఎదగనిద్దాం అనే నినాదాలతో ఆడపిల్లల భవిష్యత్తుకై ముందుకు సాగాలని వివరించారు. కొన్ని ప్రాంతాలలో బడికి వెళ్లాల్సిన పిల్లలను పనులకు పంపిస్తూ తల్లిదండ్రులు తప్పులు చేస్తున్నారని ఆరోపించారు. బడికి వెళ్లాల్సిన పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని బాలికల విద్యను ప్రోత్సహిస్తేనే సమాజం ఉన్నతంగా ఎదుగుతుందని తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఈయూతోనే సాధ్యం

- ఈ యు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామోదర్ రావు, నరసయ్య
- వివిధ సంఘాల నుండి ఈయులోకి 74 మంది చేరిక

విశాలాంధ్ర-ఒంగోలు : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కేవలం ఎంప్లాయిస్ తోనే సాధ్యమని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు పలిశెట్టి దామోదర్ రావు, జీవి నరసయ్య అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు డిపోలో ఏపిపిటిడి (ఆర్టిసి) ఎంప్లాయీస్ యూనియన్ ఒంగోలు డిపోకమిటి ఆధ్వర్యం లో బస్సుస్టాండ్ ఆవరణలో డిపోలో పనిచేస్తున్న ఆర్టిసి నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోషేయన్ నుండి ఎన్ఎం యుఏ డిపో కార్యదర్శి కె.శ్రీనివాసులు, అధ్యక్షులు యం. వెంకట్రావు, నక్కల శ్రీనివాసరావు, యం.నాగులు ఆధ్వర్య ంలో బారీఎత్తున 74 యస్.యం.యు.ఏ నుండి ఉద్యో గులు ఏపిపిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏపిజేఏసి అమరా వతి స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు ఆధ్వ ర్యంలో చేరుతున్న సందర్భంగా బస్సుస్టాండ్ లో బారీ గా ఊరేగింపుగా వారందరికీ స్వాగతం పలికారు. శుక్రవారం ఒంగోలు యస్టీఆర్ కళా పరిషత్ ఫంక్షన్ హాలులో ఒంగోలు డిపో ఎంప్లాయీస్ యూనియన్ అధ్య క్షులు బి.నాగరాజు అధ్యక్షతన భారీ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పలిశెట్టి దామోదం రావు మాట్లాడుతూ విలీనం అనంతరం పిటిడి (ఆర్టిసి) ఉద్యోగులకు ఉత్పన్నమౌతున్న సమస్యలను ఒక్కొక్క టిగా అటు ప్రభుత్వలో ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు సహాయ సహకారాల తోను, ఇటు ఆర్టిసిలో ఆర్టిసి యం.డి .సి.హెచ్ .ద్వారకా తిరుమల రావు సహకారంతో సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఆర్టిసి ఉన్నతాధికార్లకు ఎంప్లా యీస్ యూనియన్ రాష్ట్రకమిటి అందుబాటులో ఉంటూ ఆర్టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం కృషిచేస్తున్నామని తెలిపారు. ఆర్టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కారంకొరకు నిరంతరం ఎంప్లాయీస్ యూనియన్ నాయకత్వం చేస్తున్న కృషి ఫలితంగా ఇ.యు సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై ఒంగోలు డిపోలో ఇంత బారీ స్థాయిలో ఇ.యు లో చేరారని, ఆర్టిసి విలీనం నాటికి ఆర్టీసి గుర్తింపు సంఘంగా ఉండేది. ఇప్పుడు కుడా విలీనం అనంతరం ఆర్టీసీలో ప్రభుత్వ గుర్తింపు సంఘంగా 25,559 మంది సభ్యత్వంతో ఉన్న ఆర్టిసి ఇ.యు ఇలాంటీ చేరికలతో ఇంకా బలమైన శక్తిగా ఎదగ బోతుందని దామోదరరావు తెలిపారు. ఈసమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య మాట్లాడుతూ ఇప్పటికే ఐదునెలలుగా నిలిచిపోయిన ఓవర్ టైమ్ డ్యూటీ(ఓటి) మరియు 13 నెలలు గా నిలిచి పోయిన నైట్ హాల్టు & డేఔట్సు డ్యూటీస్ అలవెన్సు వెంటనే చెల్లించి భవిష్యత్ లో జీతంతో పాటు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇ.యు రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి జి.నారాయణరావు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో జరిగిన అంగీకారం మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని బకాయీలు చెల్లించాలని, మూడు విడతల్లో చెల్లిస్తామన్న డిఏ అరియర్సు చెల్లించాలన్నారు.

మరోక రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి పి.భానుమూర్తి మాట్లాడుతూ పిటిడి ఉద్యోగులకు సర్క్యులర్ నెం.1/2019 ద్వారా జారీచేసిన ఉద్యోగ భద్రత మార్గ దర్శ కాలను కొంతమంది అధికారులు ఉల్లంఘించే ప్రయత్నాలు మానుకోవాలని, అటువంటి అధికారులపై ఎండీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏపిజెఎసి అమరావతి ప్రకాశం జిల్లా అధ్యక్షులు కా. ఆర్ వి ఎస్ క్రిష్ణ మోహన్ మాట్లా డుతూ ఏపిపిటిడి ఉద్యోగులకు యెల్ల వేళలా జేఏసీ తరపున పూర్తి సహాయ సహకారములు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఇ.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.హెచ్. స్వరూపారాణీ, యస్.యస్.నారాయణ, జోనల్ సంయుక్త కార్యదర్శి బెజవాడ రవి, ఏపీ జెఏసి అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి కా. కె వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కోశాధికారి దాని, ఈయు జిల్లా అధ్యక్షులు యస్.పోల య్య, జిల్లా కార్యదర్శి పిడుగు వెంకటేశ్వరరెడ్డి, మెంటనెన్స్ కమిటి మెంబర్ కా.పి.కొండలరావు, జోనల్ నాయకులు, రీజనల్ నాయకులు, ఒంగోలు డిపో/గ్యారేజ్ అధ్యక్ష కార్య దర్శులు జి.నాగరాజు, జి.మాదవరావు జిల్లాలో ఉన్న మిగిలిన డిపోల ముఖ్యనాయకులు హాజరయ్యారు.

ఒంగోలు డిపో నూతన కమిటి ఎంపిక :- కె.శ్రీనివాసులు ను ప్రకాశం జిల్లా ఛీఫ్ వైస్ ప్రెసిడెంటుగా ఎంపిక చేయ డమైనది. ప్రస్తుతం డిపో అధ్యక్షులుగా వున్న జి నాగరాజు ని డిపో చైర్మన్ గా,ఎన్నుకోవడం జరిగింది.డిపో అధ్యక్షు లుగా యం. వెంకట్రావు,డిపో కార్యదర్శిగా జి.మాధవరావు, జాయింటు సెక్రటీస్ గాఆర్.పి.సి.కళాధర్, ఎ.జె.జె. కుమార్, నక్కల శ్రీనివాసరావు, వైస్ప్రెసిడెంటుగా, యం. నాగులు, జి.ఏ, యస్.రావు, ఆర్గనైజింగు కార్య దర్శు లుగా పి.నరేంద్ర, అసిస్టెంటు సెక్రటర్సీగాయస్.కృష్ణా, యం. ప్రసాద్‌లతో పాటు మరో 15 మంది నూతన కమిటిని ఎంపిక చేయడమైనదని రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదర రావు ప్రకటించారు.

కరెంట్ ఛార్జీల పెంపు పై ప్రజా బ్యాలెట్

విశాలాంధ్ర-టంగుటూరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంస్కర ణల వల్ల ప్రజల పై పడిన భారల గురించి ప్రజాభి ప్రాయ సేకరణ కోసం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో టంగుటూరు శ్రీనివాస థియేటర్ సెంటర్లో ప్రజా బ్యాలెట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ఓటింగ్‌లో 148 మంది పాల్గొన్నారు. కరెంట్ బిల్లుల పెరుగుదలను వ్యతిరేకిస్తూ 146 మంది ఓటువేశారు. ఇప్పటికైన ప్రభుత్వం కళ్ళు తెరిచి ట్రూ ఆఫ్ చార్జీలు, ఇందన సర్దుబాటు చార్జీలు తగ్గించక పోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మండల కన్వీనర్ వి. మోజెస్, టి. రాము, టి. నారాయణరావు, కె. శ్రీనివాస్, సిపిఐ నాయకులు టి. ప్రభాకర్, జీ. ప్రసాద్, న్యూడెమోక్రసి నాయకులు ఎమ్. నాగరాజు, వెంకటరావు, సిసింద్రీ, ఎమ్.ఎల్ పార్టీ నాయకులు పి. కోటేశ్వరరావు, జీ. వెంకటరావు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలపై వామపక్షాల ప్రజా బ్యాలెట్

విశాలాంధ్ర-కనిగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారాలు వేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, సీపీఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి కేశవ రావు విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక సుగుణవతమ్మ ఆసుపత్రి వద్ద విద్యుత్ చార్జీల పెంపుపై ప్రజా బాలెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఓటు వేశారు. ప్రజా బ్యాలెట్ లో 400 మంది ప్రజలు ఓటు వేయగా 392 ఓట్లు విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా, 8 మంది అనుకూలంగా ఓటు వేశారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఒకవైపు సతమత మవుతుంటే మరోవైపు విద్యుత్ బిల్లులు పెరుగుదల మునిగినకపై తాటికా యపడిన చందంగా ఉందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఖాసిం వలీ, సుబ్బారావు, అశోక్, కోటేశ్వరరావు, సీపీఎం నాయ కులు నరేంద్ర, పిచ్చయ్య, ఏడుకొండలు, ప్రసన్న ,బషీరా తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌కి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణానికి చెందిన ఆశా వర్కర్ జ్యోతి రెండు కాళ్లు కోల్పోవ డంతో ఆమెకు యువకేర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు రూ 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలో ఆశా వర్కర్‌గా పనిచేస్తున్న జ్యోతికి డయాబెటీస్ జబ్బు,నరాలు ఉబ్బడం రక్తం గడ్డ కట్టడం వల్ల రక్త ప్రసరణ ఆగిపోయి గాయాలు అవుతుంటాయి. ఈ నేపథ్యం లో గత ఏడాది కుడి కాలు, ఈ మధ్యలో ఎడమ కాలు తీసివేసారు. ప్రస్తుతం పూట గడవటానికి ఇబ్బంది పడుతున్నారని వీరికి ఏదైనా సహాయం చేయాలని యువ కేర్ సంస్థ సలహాదారులు హబీబ్ ఖాన్‌ను అభ్యర్థించారు. విషయం తెలుసుకున్న హబీబ్ ఖాన్ సంస్థ అధినేత ఆరీఫుద్దిన్ కు సమాచారం అందించగా జ్యోతి పరిస్థితి దయనీయంగా ఉన్నందున దాతల సహకారంతో జ్యోతికి కావలసిన మందులు, దాతల సహాయంతో సేకరించిన డబ్బులను జ్యోతికి అందించటం జరిగింది. సంస్థ ప్రతినిధులు ద్వారా సాయం పొందిన జ్యోతి దాతలకు సంస్థ ప్రతినిధులను కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా స్వామ్య శాంతి సేవ సంస్థ నాయ కులు ఆజాద్ ఖాన్, బాలయ్యయాదవ్, వెంకటయ్య, యువ కేర్ సంస్థ ఉపాధ్య క్షుడు మానం గంధాధర్‌రెడ్డి, సంస్థ సభ్యులు మాలిక్ బాషా, దిలీప్ పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాన్ని రైతులు వినియోగించుకోవాలి

మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు డి పెద్ద మస్తాన్

విశాలాంధ్ర-తర్లుపాడు : కేతగుడిపి గ్రామ పంచాయతీలోని పశు పోషకులందరూ పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ తెలిపారు. మండలంలోని కేతగుడిపి సచివాలయ పరిధిలోని బుడ్డపల్లి గ్రామంలో సర్పంచ్ డి. పెద్ద మస్తాన్ ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఎఫెక్ట్ సంస్థలు సహకారంతో పశుసంవర్ధక శాఖ వారిచే ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ద మస్తాన్ మాట్లా డుతూ ప్రస్తుత పరిస్థితులలో పశువులే జీవనోపాధిగా ఎంచుకొని ఉన్న పాడి పశువుల యాజమానులు సకాలంలో పశువుల గర్భకోశ వ్యాధులకు తగిన సమయంలో చికిత్సలు చేయించుకోవాలన్నారు. అనంతరం పశువైద్య అధికారిణి సౌజన్య మాట్లాడుతూ పశువులకి, గొర్రెలకు, మేకలకు, ఆవులకు, గేదెలకు సంక్రమించే వ్యాధుల గురించి, వాటి నివారణ గూర్చి రైతులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఏ.హెచ్.ఏ భార్గవి, ఎఫెక్ట్ సంస్థ ప్రతినిధి జి.వి. నారాయణరెడ్డి, గ్రామంలోని పశుపోషకులు, పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఆరోగ్య రక్ష

సర్పంచ్ తాటిపర్తి వనజ,

విశాలాంధ్ర- సింగరాయకొండ : గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం -3లో స్థానిక ఈదిగ మిట్ట షాధిఖానలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. సర్పంచ్ తాటిపర్తి వనజ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఆరోగ్య రక్షగా మారింది అని, ఇంత గొప్పగా పేదలకు వైద్య నిపుణులచే వైద్య సేవలు అందిస్తూ ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందిస్తూ ప్రజాల గుండెల్లో స్థిర స్థాయిగా సీఎం జగనన్న నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సురక్ష ఇంచార్జి కృష్ణ చైతన్య మరియు వైద్య నిపు ణులు, మండల అభివృద్ధి అధికారి షేక్. జమివుల్లా, ప్రజాప్రతినిధులు వైస్ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవి కుమార్ రెడ్డి, షేక్.షకీలా, ఎంపిటిసి సభ్యులు షేక్.షకీలా, సచివాలయం సెక్రటరీ సుశీల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీవో నెంబర్ 549 ప్రకారం పారిశుధ్య కార్మికులకు రూ.16 వేతనం ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు డిమాండ్

ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రిమ్స్‌లో ధర్నా

విశాలాంధ్ర-ఒంగోలు : జీవో నెంబర్ 549 ప్రకారం రిమ్స్‌లోని పారిశుధ్య కార్మికులకు రూ.16 వేలు వేతనం ఇవ్వాలని, కనీస వేతనం చట్టం ప్రకారం సెక్యూరిటీ సిబ్బందికి రూ. 12,349 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో రిమ్స్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమా నికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రీమ్స్‌లో పనిచేస్తున్న కార్మికుల అనేక సమస్యలతో అనేక ఇబ్బందితో పనిచేస్తున్నారని, అనేక పర్యాయాలు సమస్యలను ఉన్నతాధి కారులు దృష్టికి తీసుకుపోయిన ఈ ఒక సమస్య పరిష్కారానికి కాలేదు అన్నారు. జీవో నెంబర్ 549 ప్రకారం రిమ్స్ లో పనిచేస్తున్న పరిస్థితి కార్మికులకు వేతనం రూ. 16,000 ఇవ్వాలని, కనీస వేతన చట్టం ప్రకారం సెక్యూరిటీ సిబ్బం దికి నెలకు రూ.12,349 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 16వ తేదీన కలెక్టర్ ని కలిసి మెమోరాండం ఇవ్వాలని తెలిపారు. ప్రిన్సిపల్ ఎంప్లాయ్ గా రిమ్స్ అధి కారులు, ఏ జి ఐ ఎల్ కాంట్రాక్టర్ స్పందించి సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

స్పందనలో ప్రతి అర్జీని పరిష్కరించాలి

జెసి కే శ్రీనివాసులు. ప్రజల వద్దకు జిల్లా యంత్రాంగం శుభ పరిణామం కనిగిరి ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-పామూరు : ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కే శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్ర వారం పట్టణంలోని అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జగనన్నకి చెబుదాం ప్రత్యేక మండల స్థాయి స్పందన కార్యక్రమాన్ని కనీసం సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌తో కలిసి జేసి శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించకుండా కార్యాలయం చుట్టూ అర్జీదారులను తిప్పుకోవద్దన్నారు. అలసత్వం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రత్యేక స్పందన కార్యక్రమానికి 694 అర్జీలు వచ్చాయని తెలిపారు. పరిష్కరించలేని సమస్యలను అర్జీదారులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్జీలను పరిష్కరించే విషయంలో ఉన్నత ప్రమాణాలను పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని సమస్యలను ఉన్నత స్థాయి అధికారులకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో అర్జీదారులకు వివరించాలన్నారు. పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ పట్టణ సమస్యలపై అర్జీని అందజేశారు. నుచ్చుపొద, వగ్గంపల్లి, దాదిరెడ్డిపల్లి, లక్ష్మీ నరసాపురంలలో సచివాలయాలలో నిర్మించిన పరిశుద్ధ రూములకు బిల్లులు ఇంకా చెల్లించలేదని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా "జగనన్న శాశ్వత భూ హక్కు భూ సర్వే" కార్యక్రమంలో భాగంగా సర్వే చేసిన భూములకు సంబంధించిన హక్కు పత్రాలను లబ్ధిదారులకు. అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్.డి.ఓ. అజయ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నారదముని, ఉమాదేవి, ఎం.పి.పి. ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, సింగల్ విండో చైర్మన్ పువాడి వెంకట సుజాత రాంబాబు, సర్పంచ్ అల్లూరి రాగమ్మ, ఎం.పి.డి.ఓ. వి. శ్రీనివాసులు, తహశీల్దార్ ఏ.సురేష్. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యతోనే అధికంగా సాఫ్ట్‌వేతేర ఉద్యోగాలు

ఐక్యూగురు అధినేత యూ ఈశ్వర్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : డిగ్రీ చదువుకున్న అన్ని గ్రూప్ విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగంలోనికి ఎక్కువ ప్రవేశిస్తు న్నారని సాఫ్ట్వేరేతర ఉద్యోగాలు కూడా వారికే అందుబాటులో ఉంచే ప్రయత్నం వివిధరకాల జాతీయ అంతర్జాతీయ సంస్థలు చేస్తున్నాయని విద్యార్థులు ఈ విషయంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ఐక్యూ గురు ప్లేస్మెంట్ అకాడమీ నిర్వహణాధికారి ఉమ్మడి ఈశ్వర్ అన్నారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాల వేదికగా క్యాంపస్ రిక్రూట్మెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు డిగ్రీ మొదటి, రెండవ మరియు మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటైన ఉపాధిరంగ కోర్సులు ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై జరిగిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఈశ్వర్, వారి బృందం పాల్గొని విద్యార్థులకు సరైన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ అండ్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కె. పవన్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ యమ్. వి రాఘవేంద్ర, సీనియర్ అధ్యాపకులు జి. రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించాలి

టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-కంభం : రాష్ట్రంలో జగన్ రెడ్డి చేస్తున్న ఆరాచక పాలనను గురించి ప్రజలకు వివరించాలని గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి కంభం టీడీపీ శ్రేణులకు పిలుపుని చ్చారు. కంభం పట్టణంలో శుక్రవారం కందులాపురం సెంటర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కంభం మండల అధ్యక్షులు తోట. శ్రీను అధ్యక్షతన ఏర్పా టు చేసిన మండల కార్యకర్తల సమావేశంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ళ వైసీపీ పాలనలో ఒక్క అభివృద్ధి కూడా చేయటం చేతకాని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన చంద్రబాబు ఎటువంటి ఆధారాలు లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో బాబు ను జైలులో పెట్టి జగన్ రెడ్డి తన శాడీజం చూపిస్తున్నారని, జగన్ శాడీజాన్ని అరాచ కాలను, "బాబుతో నేను" కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రజలకు వివరిం చాలని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంభం మండల తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీపతి ప్రకాశం నియామకం

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం ఢిల్లీ నుండి ఏఐసిసి జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ ద్వారా వెలువడింది. అందులో ప్రకాశం జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షు నిగా శ్రీపతి ప్రకాశం మరోసారి నియమితులయ్యారు. ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ద్వారా అనేకమంది ఎమ్మెల్యేలు మంత్రులు అయి కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో నడిరోడ్డుపై పార్టీని వదిలేసి వేరే పార్టీలోకి చేరిపోయారు. రాబోవు రోజుల్లో దేశంలోనే కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుబోతుందని, రాబోవు ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని రాహుల్ గాంధీ కచ్చితంగా ప్రధాని అవుతారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో కూడా బలం పుంజుకోవటానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

దూదేకులకు చట్టసభలో స్థానం కల్పించాలి

రాష్ట్ర యూత్ అధ్యక్షులు డి పెద్ద మస్తాన్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : జాతి ఉనికి కోసం, చట్టసభల్లో స్థానం కోసం దశాబ్దాలపాటు దూదేకులు అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారని, నూర్ భాషా (దూదేకుల) సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులు డి.పెద్ద మస్తాన్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని న్యూ హాలండ్ ట్రాక్టర్ షోరూమ్ నందు చలో గుంటూరు, దూదేకుల సింహగర్జన బ్రోచరును శుక్రవారం దూదేకుల ముస్లిం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ డి. నాగూర్ మీరావలి,రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. ఆదాం సాహెబ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు దూదేకుల. పెద్ద మస్తాన్, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఖాసిం పీరా, మార్కాపురం 18, 23 వార్డుల కౌన్సిలర్లు డి. కరిముల్లా, డి. ప్రసాద్, మార్కా పురం డివిజన్ నూరు భాష (దూదేకుల) సంఘం నాయకులు షేక్. మమ్మద్ అలీ, దరిమడుగు. కాసిం పీరా, డి. బాబా సాహెబ్, ఖాజి, గొబ్బూరు. సప్తగిరి, సుంకేసుల. నాసర్, గార్ల దిన్నె. ఖాసీం, డి. ఖాదర్, దూదేకుల యూత్ కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీ చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : గిద్దలూరు, చేకూరపాడు, ఈత ముక్కలలోని ఎయిడెడ్ విద్యా సంస్థల్లో కొద్ది రోజుల్లో భర్తీ చేయ నున్న ఎస్జీటి, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్ని పారదర్శకంగా భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోటికలపూడి జయరాం జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎన్ఎస్పి గెస్ట్ హౌస్‌కు వచ్చిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను జయరాం కలిశారు. సెయింట్ పాల్స్ ఎలిమెంటరీ, మరియు హై స్కూల్, గిద్దలూరు, ఎస్ వి ఎస్ ఓరియంట్ హై స్కూల్, చేకూరపాడు, ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఈతముక్కలలో సుమారు 20 ఎస్జీటీ మరియు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయబోతున్నట్టు జయరాం కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం, ఎయిడెడ్ టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సిందిగా జయరాం జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. గిద్దలూరు సెయింట్ పాల్స్ స్కూల్కు మైనారిటీ స్టేటస్ ఉందని, ఆ సంస్థకు రోస్టర్ ఉండదని డీఈఓ చెబుతున్నారని, మైనారిటీ స్టేటస్ సర్టిఫికెట్ను పునః పరిశీలించాలని జయరాం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను కోరారు.

జైల్లో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు

పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-కనిగిరి : రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రాణాలకు ముప్పు ఉందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్య విషయంలో ప్రభుత్వం, జైలు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు హెల్త్ కండిషన్ పై వాస్తవాలు బయట పెట్టడం లేదని విమర్శించారు. చంద్రబాబు ఆరోగ్య విషయంలో తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో అధికారులు ఇదంతా కావాలనే చేస్తున్నారని జరుగుతున్న పరిణామాలను బట్టి అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. శుక్రవారం కనిగిరి తెదేపా శ్రేణులతో కలిసి ఉగ్ర నరసింహా రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో చంద్రబాబు నాయుడు ఆరో గ్యాన్ని దెబ్బతీసే కుట్ర జరుగుతుందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్య క్రమంలో తెదేపా నాయకులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మినేని సురేంద్ర రెడ్డి ,అచ్చాల రవి , దొడ్డ వెంకటసుబ్బారెడ్డి ,షేక్ అహ్మద్, గుడిపాటి ఖాదర్, గోన ప్రతాప్, వాజిదా, కరిముస్సీసా, పార్వతి, నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో మొక్కలకు ఆరోగ్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : బత్తాయి, నిమ్మ పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించిన ట్లయితే మొక్కలు ఆరోగ్యవంతంగా ఉండటమే కాక ఫల సాయం కూడా అత్యధికంగా లభిస్తుందని అగ్రికల్చరల్ రిజిస్ట్రేషన్ శాస్త్రవేత్త డాక్టర్ ఎల్ రాజేష్ చౌదరి అన్నారు. శుక్రవారం బత్తాయి, నిమ్మ పండించే రైతులకు పంట యాజ మాన్యంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రిజిస్ట్రేషన్ శాస్త్రవేత్త డాక్టర్ ఎల్ రాజేష్ చౌదరి మాట్లాడుతూ బత్తాయి, నిమ్మ జాతి మొక్కలలో ఇనపదాతువు లోపం సంభవించి ఆకులు పసుపు పచ్చగా రంగు లో మారడం జరుగుతుందని రైతులు నివారణ కొరకు 13- 13- 0 -13 రకం మందును వేయాలని ఆయన తెలిపారు. పండ్ల తోటలు ,బత్తాయి, తదితర ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులు దీనిపై సలహాల కొరకు 7995086 922 నంబరుకు సంప్రదించాలని ఉద్యానవన శాఖ అధికారి ఎం రవి వెంకన్న బాబు అన్నారు. కార్యక్రమంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ఎస్ఎంఎస్ డాక్టర్ శివకుమార్, మండల వ్యవసాయాధికారి బి ప్రసాద్ రావు, ఏఈఓ నాగరాజు, ఫిషరీష్ అధికారి ఏలీషా, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్ట ణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం మండలం గడ్డమీదిపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. గ్రామంలో ఘనంగా హారతులు ఇచ్చి మంత్రికి ప్రజలు స్వాగతం పలికారు. గ్రామంలో గడప గడపకు తిరిగి సంక్షేమ పథకాలు వివరించారు. గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకుంటూ అప్పటికప్పుడు పరిష్కరిం చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండ పాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-మార్కాపురం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రేస్ కోచింగ్ సెంటర్ నందు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి శరత్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరుబయట నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమల నుంచి తగిన రక్షణ జాగ్రత్తలు చేపట్టి తద్వారా విష జ్వరాలను బారిన పడకుండా కాపాడు కోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, తాజాగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో కంభం ప్రభుత్వ డిగ్రీ కళా శాల గణిత శాస్త్ర అధ్యాపకులు సయ్యద్ జిలానీ, నాయకులు ఏనుగుల రవికుమార్, ఆర్. విప్లవకుమార్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్రిజ్ బహుకరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలం లోని నల్లమడుగుల ఎలిమెంటరీ స్కూల్ పిల్లల అవసరాల దృష్ట్యా నల్లముడుగుల యువత ఆధ్వర్యంలో 35 వేల రూపాయల విలువ చేసే ఫ్రిజ్ మరియు బీరువా, నోట్ పుస్త కాలు, పెన్నులు, పెన్సిళ్లు శుక్రవారం బహుకరించడం జరిగింది. గ్రామ యువతకు స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ముడిమాల నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు షేక్ హుసేన్, రామిరెడ్డి, సుబ్బరాయుడు, ప్రతాప్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అహ్మద్, ఉపాధ్యాయు రాలు అనురాధ, సీఆర్పీ మహేష్ పాల్గొన్నారు.

సర్పంచ్ మృతికి సంతాపం తెలిపిన మంత్రి సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పుల్లలచెరువు మండలం మల్లాపాలెం సర్పంచ్ మంగినపల్లి సుబ్బయ్య మృతి పట్ల రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సర్పంచ్ అకాల మరణం పట్ల సంతాపం తెలిపిన మంత్రి సురేష్ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుబ్బయ్య మృతి దురదృష్టకర సంఘటన అని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ నెల 14న బ్యాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర-మార్కాపురం : విజయ దశమి పర్వదినం సందర్భంగా మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ శనివారం సాయం త్రం 5 గంటలకు పట్టణంలోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి క్రీడా వికాస కేంద్రం ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలు జరుగ నున్నాయని స్పోర్ట్స్ అండ్ యోగా క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు భీమవరం వెంకటేశ్వర్రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి క్రింద రూ 12,000, ద్వితీయ బహుమతి రూ 10,000, తృతీయ బహుమతి క్రింద రూ 8,000, చతుర్ధ బహుమతి క్రింద రూ 6,000 లను, క్వార్టర్ ఫైనల్ రన్నర్ కు 2,000 లను 4 టీమ్స్‌కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి గుంటూరు జిల్లాలకు చెందిన ప్లేయర్స్‌తో పాటు ఇన్విటేషన్ టీమ్స్ అర్హులని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే టిమ్‌లు అమర్‌నాథ్ 9703244003, చాంద్ భాష 7022838353 లను సంప్ర దించి, శనివారం సాయంత్రం 4 గంటలకు రిపోర్టు చేయాలని, ఎంట్రీ ఫీజు రూ 4,00 చెల్లించాలని అలాగే పోటీలకు సంబందించి తుది నిర్ణయం నిర్వహకులదేనని స్పోర్ట్స్ యోగా క్లబ్ అధ్యక్షులు బి వేంకటేశ్వరరెడ్డి తెలిపారు.

రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన నందిని

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బాలేబోయిన నందిని అండర్ 17 బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధా కర్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల చీమకుర్తి లో జరిగిన జిల్లాస్థాయి బేస్ బాల్ సెలక్షన్స్ లో నందిని ప్రకాశం జిల్లాకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భ ంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది నందిని నీ అభినందించారు అదేవిధంగా విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ నాయుడును కూడా అభినందించారు.

కేదారేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడు మండలంలో ని కేతగుడిపి గ్రామం లో వెలసిన శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ కేధారేస్వర స్వామి ఆలయంలో మార్కా పురం నియోజకవర్గ శాసన సభ్యులు కుందూరు నాగార్జునరెడ్డి దంపతులతో పాటు కుటుంబ సభ్యులందరూ కలిసి రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలను శుక్రవారం నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయంలో వేద పండితులతో సాంప్రదాయకంగా, శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కె.పి కొండారెడ్డి సతీమణి సుబ్బమ్మ మరియు మార్కాపురం శాసన సభ్యులు కుందురు నాగార్జునరెడ్డి దంపతులు మరియు ఆయన సోదరుడు కుందురు కృష్ణ మోహన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం జరిగింది.

ముప్పారపు బాబుకు నివాళులు

విశాలాంధ్ర-పామూరు : మండలం లోని మోపాడు పంచాయతీ ఆకేని కాలనీకి చెందిన ముప్పారపు బాబు గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. శుక్రవారం వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి మోపాడు గ్రామానికి వెళ్లి ముప్పారపు బాబు ప్రార్థివాదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చప్పిడి రామయ్య, గాజులపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, కోట కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.